# కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

### రెండవసారి కొలువుదీరిన పాలక మండలి చైర్మన్ అప్పాగారి చంద్రశేఖర్



జహీరాబాద్ వాయిస్ టుడే అక్టోబర్23 : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.30 కోట్లతో ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తెలిపారు. శుక్రవారం ఆలయంలో ఏర్పాటు చేసిన నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు నూతన ధర్మకర్తల మండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పేరును సభ్యులు ప్రతిపాదించగా, ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించేలా ఆహ్వానిస్తామని తెలిపారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల ద్వారా భక్తులకు మెరుగైన వసతులు కల్పించి క్షేత్రానికి మరింత విశిష్ట గుర్తింపు తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకమండలి సభ్యులు, జహీరాబాద్



నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్,ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు. పాటిల్, జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి. ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్.కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పటేల్. నాల్కల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. భాస్కర్ రెడ్డి. బడంపేట్ రాచన్న స్వామి ఆల కమిటీ చైర్మన్ జగదీష్ స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదరికాన్ని అధిగమించి పీజీ మెడికల్‌లో రాణించిన డాక్టర్ రూత్ జాన్ పాల్



ఖమ్మం, అక్టోబర్ 22 ( వాయిస్ టుడే): నగరంలోని రమణగుట్ట మురికివాడకు చెందిన కొయ్యల రూత్ జాన్ పాల్ పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు . నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆమె ఎన్నో కష్టనష్టాలు , అవమానాలను ఎదుర్కొంటూ చదువే లక్ష్యంగా ముందుకు సాగారు . తల్లి దండ్రుల దగ్గర ఉంటూ హైస్కూల్ , ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన అనంతరం వైద్య విద్యపై ఉన్న ఆసక్తితో ఖమ్మంకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేవీ కృష్ణారావు తదితరుల సహకారంతో హైదరాబాద్‌లో ఎంసెట్ కోచింగ్ తీసుకున్నారు . అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసి , హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ విభాగంలో పీజీ వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభను చాటుకున్నారు . పేదరికం తన లక్ష్యానికి అడ్డుకాదని నిరూపించిన డాక్టర్ రూత్ జాన్ పాల్‌ను పలువురు అభినందించారు . పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు , నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు .



## గ్రామీణ వైద్యుల సమస్యల సాధనకే 7వ మహాసభ

### మండల అధ్యక్షుడు నేరెళ్ళ నరసింహారావు

ముదిగొండ మండలం అక్టోబర్ 23 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, వనంవారి కిష్టాపురం గ్రామంలోని మామిడితోట (మెయిన్ రోడ్) వద్ద ఈ నెల 25-10-2026 ఆదివారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ముదిగొండ మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం, తెలంగాణ అనుభవ వైద్యుల సంక్షేమ సంఘాల సమాఖ్య అనుబంధం) ఆధ్వర్యంలో 7వ మహాసభ అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నేరెళ్ళ నరసింహారావు అధ్యక్షత వహించగా, బెల్లంకొండ పెద్ద భాస్కర్ వేదిక పరిచయం, వి. ఉపేందర్ వందన సమర్పణ చేయనున్నారు. విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎ. వెంకటాచారి హాజరుకానున్నారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం పారా మెడికల్ బోర్డు ద్వారా 'కమ్యూనిటీ పారా మెడికల్ ట్రైనింగ్' పొందిన గ్రామీణ వైద్యులకు వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని, మిగిలిన వారికి శిక్షణ కొనసాగించాలని, అలాగే గ్రామీణ వైద్యులపై టీ.జీ.యూ.సి. వారు నమోదు చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని, గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఉదయం 10:00 గంటలకు ప్రముఖ పేరడీ సింగర్ మూసా గాన కచేరీ, మధ్యాహ్నం 2:30 గంటలకు భోజన వసతి ఏర్పాటు చేయబడ్డాయి. అర్హత లేని పి.ఆర్.పి.లకు, హాస్పిటల్ యాజమాన్యాలకు సభలోకి అనుమతి లేదని, ప్రతి గ్రామీణ వైద్యుడు తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డు ధరించి హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని గౌరవ అధ్యక్షులు వర్ధన్ రాజ్, ఉపాధ్యక్షులు ఖలీల్, పి. మోహనరావు, నాగేశ్వరరావు, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ షేక్ సోందుసాహెబ్ కోరారు.ం

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి

### వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

భద్రాచలం, అక్టోబర్ 23: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక, భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న అమరవీరుల స్తూపాల వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సభలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు ఎం.బి. నర్సారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు మారెడ్డి శివాజీ, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు శివ ప్రశాంత్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దొడ్డి దారిన ఎన్నికల కమిషన్ ను ఉపయోగించుకొని అధికారంలో కొనసాగాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం సర్ ప్రోగ్రాం పేరుతో దేశంలో ఇప్పటికే 14 కోట్ల ఓట్లను తొలగించారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అనేక అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న జ్ఞానేశ్వర్ ను తీసుకువచ్చి ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ గా నియమించుకొని తమ సొంత ప్రయోజనాలను కాపాడుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. సర్ ప్రోగ్రాం లో మతం ఆధారంగా ఓట్లను తొలగించే కార్యక్రమం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సంఘం



ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిజెపికి ఏజెంటుగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడేందుకు వామపక్ష, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌తో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గద్దం స్వామి, ఐద్వా పట్టణ కార్యదర్శి జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, పట్టణ అధ్యక్షులు జీవనజ్యోతి, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సున్నం గంగా పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు,అజయ్ కుమార్, చంద్ర లీల,వెంకటలక్ష్మి,ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి, గౌతమి,ఉస్తేలా జ్యోతి, నాగలక్ష్మి, కనక శ్రీ,ప్రజా సంఘాల నాయకులు సాయన్న, రాఘవయ్య,రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.



## బూరుగడ్డ ఆలయంలో ఘనంగా గోపూజ కార్యక్రమం

హుజూర్ నగర్: అక్టోబర్, 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయము 10-00 గంటలకు గోపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ప్రతినెల గోపూజకు డజన్ అరటి పండ్లు సమర్పిస్తున్న వారు (ఎన్ ఎస్ ఆర్ ఫ్రూట్స్) నాళం శ్రీనివాసరావు దంపతులు.శాశ్వత గోపూజకు సహకరించిన వారు ,ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణ దంపతులు (యు.ఎస్.ఎ) వాస్తవ్యులు మంగళగిరి శలమాచార్యులు ధర్మపత్ని దేవకీ దంపతులు,ఎంపీ లక్ష్మణరావు ధర్మపత్ని లక్ష్మీ శైలజ దంపతులు (కార్యనిర్వహణ అధికారి గ్రేడ్-1)ఈ కార్యక్రమంలో,ఆలయ,కార్యానిర్వహణాధికారి నాగేళ్ల శంబీరెడ్డి. ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్ ఆలయ ధర్మకర్తలు,యరగాని సతీష్ గౌడ్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య నాగేశ్వరావు. పిట్టల గురవయ్య. కాస్తల శంకర్. ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. మరియు యరగాని గోపాలం. యరగాని గోపాలం. సైదులు. నర్సయ్య. విరస్వామి, విజయలక్ష్మి.యలమంచమ్మ .అరుణమ్మ. ఆలయ సిబ్బంది,వై కిరణ్ గౌడ్, వై రమేష్. వై ఉపేందర్. మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరు

ఖమ్మం, అక్టోబర్ 23 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా కోర్టు ప్రముఖ సీనియర్ న్యాయవాది హైదర్ అలీ కుమారుడి వివాహం నేడు విజయవాడ జ్యోతి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగిన సందర్భంగా, సదరు వివాహ వేడుకకు రాష్ట్ర జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఎండీ ఇలియాస్ ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ప్రధాన కార్యదర్శి నాసర్ కోశాధికారి ఎండీ అబ్దుల్ హకీమ్ ఫౌండర్ సభ్యులు బి ఎస్ ఎన్ ఎల్ సలీం పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపినారు.

## పోలియో రహిత సమాజమే మన లక్ష్యం, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి



ఖమ్మం , అక్టోబర్ 23 ( వాయిస్ టుడే): ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ పోలియో వ్యాధి నివారణపై ప్రజలలో అవగాహన కల్పించాలని, పోలియోవైరస్ వలన వ్యాపిస్తుందని, పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అని ఇది ముఖ్యంగా కలుషితమైన ఆహారము మరియు నీరు, పోలియో సోకిన వ్యక్తి మలము ద్వారా ఈ వైరస్ బయటకు వస్తుందని,చేతులు సరిగా కడుక్కోకపోవడం వల్ల లేదా పారిశుద్ధ్య లోపాలు ఉన్నప్పుడు ఈ వైరస్ ఆహారము,తాగునీటి ద్వారా ఇతరుల శరీరంలోకి నోటి ద్వారా ప్రవేశిస్తుందని ఇది ప్రధానంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రభావితం చేసి, శాశ్వత పక్షవాతానికి గురిచేస్తుందని పేర్కొనడం జరిగింది. పోలియో వ్యాధిని పూర్తిగా నివారించడానికి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు జాతీయ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ ప్రకారం పోలియో చుక్కలు, పోలియో టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమైనదని పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , భారతదేశంలో 2011 నుంచి ఇంతవరకు ఒక్క పోలియోకేస్ కూడా నమోదు కాలేదని అలాగే తెలంగాణ రాష్ట్రంలో 2007 సంవత్సరం తర్వాత నుంచి ఇంతవరకు ఒక కేసు పోలియో పాజిటివ్ నమోదు కాలేదని, పోలియోపై అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలని తెలియపరిచారు.

## అమెరికాలో గుండెపోటుతో ఖమ్మం యువతి మృతి



ఖమ్మం : అమెరికాలో ఉన్న ఖమ్మం యువతి గుండెపోటుతో మృతి చెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం(అక్కడ గురువారం రాత్రి 7 గంటల సమయం) చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరం వరదయ్యనగర్‌లో నివసించే నల్లమల ఆనంద్ వ్యవసాయ మార్కెట్‌లో కమీషన్ వ్యాపారం చేస్తున్నారు. ఆయన స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి జగన్నాథపురం. వర్తక సంఘంలో ఎగుమతి శాఖ అధ్యక్షుడిగానూ ఉన్నారు. భార్య కల్పన విద్యుత్తు సంస్థ టౌన్ ఈఆర్‌ఓలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. వీరికి కుమార్తె అక్షిత(26), కుమారుడు అక్షయ్ ఉన్నారు. పిల్లలిద్దరూ ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్లారు. అక్కడ న్యూయార్క్ అల్బనీ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఎంఎస్ పూర్తి చేసిన అక్షిత ఇటీవల ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలుస్తోంది. తాను ఉంటున్న ఇంటి ఎదుట నడుస్తూ తండ్రితో ఫోన్‌లో మాట్లాడింది. కొద్దిసేపటికి ఇంటి నుంచి బయటకు వచ్చిన సోదరుడు ఆమె అపస్మారక స్థితిలో పడిపోయి ఉండగా గుర్తించి ఆసుపత్రికి తరలించాడు. గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.